1St Year Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 142 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 06 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 142 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 06 April 2025 PAGES : 8 PRICE : 3/-

## చంద్రబాబు పిలుపుతో పీ4కి అనూహ్య స్పందన...

**ముందుకువచ్చిన ప్రసాద్ సీడ్స్ అధినేత**

**కొమ్మమూరు ఎత్తిపోతల పథకానికి ప్రసాద్ సీడ్స్ రూ. 10 కోట్ల విరాళం**

**5,315 ఎకరాలకు సాగునీరు, తాగునీటి సమస్య పరిష్కారం**

**త్వరలో డీపీఆర్ సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని అధికారులకు సీఎం ఆదేశం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 5)**



పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన 'పీ4' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. పేదలకు సహాయం చేసేందుకు సంపన్నులు, పారిశ్రామికవేత్తలు ముందువస్తున్నారు. ఈ క్రమంలో, చంద్రబాబు పీ4 పిలుపును అందుకుని గుంటూరు జిల్లాకు చెందిన ఒక పారిశ్రామికవేత్త తన సొంత నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడానికి ముందుకు వచ్చారు. కాకమాను మండలంలోని రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కాలువ ద్వారా నీటి సౌకర్యం ఉన్నప్పటికీ, చివరి భూములకు నీరు చేరడం లేదు. ఈ ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తే రైతుల కష్టాలు తీరుతాయని భావించిన ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్, పీ4 కార్యక్రమానికి స్పందించి తనవంతు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.ప్రసాద్ సీడ్స్ చైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తమ ఆలోచనను తెలియజేశారు. కొమ్మమూరు ఎత్తిపోతల పథకం నిర్మాణానికి రూ.10 కోట్లు విరాళంగా ఇస్తామని ప్రకటించారు. దీని ద్వారా తమ స్వగ్రామమైన కాకమానుతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు

**షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం చేరుకోవాల్సిన పవన్**

**సీతారాముల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలను సమర్పించాల్సిన డిప్యూటీ సీఎం**

**పర్యటన రద్దు చేసుకున్నట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 5)**



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దయింది. రేపు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణానికి పవన్ హాజరు కావాల్సి ఉంది. హైదరాబాద్ లోని నివాసం నుంచి రోడ్డు మార్గంలో సాయంత్రం 5 గంటలకు ఆయన భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. రాత్రి భద్రాచలంలో బస చేసి, రేపు స్వామి వారి కళ్యాణానికి హాజరై ఏపీ ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలను సీతారాములకి సమర్పించాల్సి ఉంది. అయితే పవన్ పర్యటన రద్దు అయినట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం అందింది. తన పర్యటన వల్ల భక్తులకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో పవన్ తన పర్యటనను రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఈ నెల 11న ఒంటిమిట్టలో కోదండరాములవారి కళ్యాణోత్సవం జరగనుంది. ఏపీ ప్రభుత్వం తరపున స్వామివారికి ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు.

## జగన్-షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉంది

**వేంపల్లి సతీశ్ రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 2)**



ఆస్తుల పంపకానికి సంబంధించి వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీశ్ రెడ్డి విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఆమెను సీఎం చంద్రబాబు తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని చెప్పారు. ఆ ఆస్తుల ఆస్తులు ఇవ్వలేదని షర్మిల అంటున్నారని మిగతా 2లో

## పిఠాపురంలో నూతన రోడ్లను ప్రారంభించిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 2)**

పిఠాపురం నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన నూతన రోడ్లను జనసేన ఎమ్మెల్సీ నాగబాబు ప్రారంభించారు. డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా ఈ కొత్త రోడ్లను నిర్మించారు. ఇవాళ ఉదయం పిఠాపురం మండలం, కుమారపురం హౌసింగ్ లే అవుట్-1లో రూ. 15.70 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును నాగబాబు... శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత విరవ గ్రామం నుంచి గోకివాడ బ్రిడ్జి వరకు మిగతా 2లో



## ఆయుధాలు వీడండి: మావోయిస్టులకు అమిత్ షా పిలుపు



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 5)**

మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఆయన ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోయిస్టులు ఆపలేరని అన్నారు. 2026 మార్చి నాటికి నక్సల్ సమస్య అంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిశాయని ఆయన అన్నారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. మావోయిస్టులు మనలో భాగమేనని, ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం ఉండదని అన్నారు. ఆయుధాలను చేతబూని స్థానికుల, గిరిజనుల అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు.

## కాంగ్రెస్ పభుత్వం ఎంత చెప్పినా.. అవి మోదీ బియ్యమే

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 5)**



రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోన్న బియ్యానికి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రధాని మోదీ ఫొటో ఉన్న ఫ్లెక్సీలు పెడితే చింపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత చెప్పినా.. అవి మోదీ బియ్యమే అని అన్నారు.

"ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేటలో భాజపా కార్యకర్తలు ప్రధాని మోదీ ఫొటోతో ఉన్న ఫ్లెక్సీ పెడితే.. పోలీసుల సాయంతో చింపేయిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పెట్టుకోండి.. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ, ప్రధాని ఫొటో పెట్టండి. ఎందుకంటే బియ్యానికి డబ్బులిచ్చేది కేంద్రమే కాబట్టి. కాంగ్రెస్ ప్రభుత్వం కాస్త విజ్ఞతతో వ్యవహరించాలి. బియ్యం విషయంలో రాష్ట్రం వాటా ఏమైనా ఉంటే చెప్పండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. భారాస అధికారంలో ఉన్నప్పటినుంచీ లబ్ధిదారులకు సన్నబియ్యం ఇవ్వాలని భాజపా డిమాండ్ చేస్తూనే ఉంది. ఇన్నేళ్లకు ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడం మొదలుపెట్టారు" అని బండి సంజయ్ అన్నారు.

## టాటా క్యాపిటల్ ? 15 వేల కోట్ల ఐపీఓ.. సెబీకి పత్రాలు దాఖలు

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 5)**

టాటా గ్రూపునకు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ టాటా క్యాపిటల్ తొలి పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతోంది. రూ.15 వేల కోట్లు సమీకరించేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి కాన్ఫిడెన్షియల్ ప్రీ ఫైలింగ్ రూట్‌లో డీహెచ్‌ఆర్‌పీ సమర్పించింది. కొత్త షేర్ల జారీ, ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో నిధుల సమీకరణ జరగనుంది. టాటా క్యాపిటల్‌ను అప్పర్ లేయర్‌గా ఎన్‌బీఎఫ్‌సీగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుర్తించింది. దీంతో ఈ సంస్థలు తప్పనిసరిగా 2025 సెప్టెంబర్ లోగా లిస్ట్ అవ్వాల్సి ఉంటుంది. ఈ మేరకు ఇప్పటికే బోర్డు ఆమోదం పొందింది. 2.3 కోట్ల ఈక్విటీ షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రస్తుత వాటాదారులు తమ వాటాలను తగ్గించుకోనున్నారు. ప్రస్తుతం టాటా క్యాపిటల్‌లో మిగతా 2లో




## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

**మల్కాజ్‌గిరి పార్లమెంటు పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి**

**తాగునీటి సరఫరా, రోడ్లు సరిగ్గా లేవని మంత్రి దృష్టికి తెచ్చిన ఎంపీ**

**హైడ్రా పేరిట డబ్బులు వసూలు చేస్తున్న వారిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 5)**

తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ సమావేశమయ్యారు. తన పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి అయిన శ్రీధర్ బాబును ఆయన కోరారు. నియోజకవర్గంలో తాగునీటి సరఫరా సరిగా లేదని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, చెరువులు మురికి కూపాలుగా మారాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే, హైడ్రా పేరిట డబ్బులు వసూలు చేస్తున్న బ్లాక్‌మెయిలర్లపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్న దేవాలయాలను కూడా దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావడంతో పలు మిగతా 2లో

## మరింత సాయానికి మేం సిద్ధం

**మయన్మార్‌కు భారత్ భరోసా**

**మోదీతో ఆ దేశ సైనిక ప్రభుత్వాధినేత లాయింగ్ భేటీ**

**పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని ప్రధాని పిలుపు**

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 5)**



ఇటీవలి భూకంపంతో తీవ్రంగా దెబ్బతిన్న మయన్మార్‌కు మరింత సాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా బ్యాంకాక్‌లో తనతో సమావేశమైన మయన్మార్ సైనిక ప్రభుత్వాధినేత మిన్ ఆంగ్ లాయింగ్‌కు ఈ మేరకు భరోసా ఇచ్చారు. దాదాపు 35 నిమిషాలపాటు సాగిన వీరి భేటీలో పలు ద్వైపాక్షిక అంశాలు చర్చకు వచ్చాయి. మయన్మార్‌లో సాధ్యమైనంత త్వరగా, విశ్వసనీయ రీతిలో ఎన్నికలు జరిపించాలని.. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని లాయింగ్‌కు మోదీ సూచించారు. గత నెల 28 నాటి భూకంపం దెబ్బకు అతలాకుతలమైన తమ దేశానికి 'ఆపరేషన్ బ్రహ్మ' ద్వారా వేగంగా చేయూత అందించినందుకు మోదీకి మయన్మార్ సైనిక పాలకుడు కృతజ్ఞతలు తెలిపారు. ఆ దేశంలో 2021 ఫిబ్రవరిలో ఆంగ్ శాన్ సూకీ ప్రభుత్వాన్ని కూలదోసి.. లాయింగ్ నేతృత్వంలోని సైన్యం పరిపాలనా బాధ్యతలు చేపట్టింది. అప్పటి నుంచి మోదీతో లాయింగ్ భేటీ కావడం ఇదే తొలిసారి.

**నేపాల్ ప్రధానితోనూ భేటీ :** నేపాల్ ప్రధానమంత్రి కె.పి.శర్మ ఓలితోనూ ప్రధాని మోదీ బ్యాంకాక్‌లో భేటీ అయ్యారు. పలు ద్వైపాక్షిక అంశాలపై వారిద్దరూ చర్చించారు. వాణిజ్యం, రవాణా తదితర రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. భూటాన్ ప్రధానమంత్రి షెరింగ్ తోబ్గేతోనూ మోదీ సమావేశమయ్యారు.

**థాయ్‌లాండ్ రాజుతో చర్చలు :** థాయ్‌లాండ్ రాజు మహా వజీరలాంగ్‌కోర్న్, రాణి సుథిదా బజ్రాసుధాబిమాలలక్షనలతో మోదీ భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై మిగతా 2లో

మొదటి పేజీ తరువాయి

## చంద్రబాబు పిలుపుతో పీ4కి అనూహ్య స్పందన...

నాలుగు దశాబ్దాలుగా విత్తన వ్యాపారంలో ఉన్న కారుమంచి ప్రసాద్, 1995 నుంచి ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహాయం చేస్తున్నారు.

కారుమంచి ప్రసాద్ చేసిన విరాళం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చంద్రబాబు అన్నారు. కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కోసం వెంటనే డీపీఆర్ సిద్ధం చేయాలని, అనుమతులు మంజూరు చేయాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రసాద్ అందించే ఆర్థిక సహాయంతో అధికారులు సమన్వయం చేసుకుని లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. తన ఆలోచనలకు అనుగుణంగా ప్రజలు ముందుకు రావడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.

43 కిలోమీటర్ల పొడవున్న కొమ్మమూరు కాలువలో చివరి 10 కిలోమీటర్ల మేర భూములకు సాగునీరు సరిగా అందడం లేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ నిర్మించాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే కాకమాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

అలాగే, కాకమాను మండలంలో తాగునీటి సమస్య కూడా తీరుతుంది. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 10 కిలోమీటర్ల పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. ప్రసాద్ వ్యక్తిగతంగా సహాయం చేయడానికి ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.

## జగన్-షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉంది

సతీశ్ రెడ్డి విమర్శించారు. జగన్, షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉందని చెప్పారు. టీడీపీ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందని... ప్రజలను దాన్నుంచి డైవర్ట్ చేయడానికి షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శించారు. చంద్రబాబుకు మేలు చేసేందుకే షర్మిల... జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## పిఠాపురంలో నూతన రోడ్లను ప్రారంభించిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ. 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గం సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టాటా క్యాపిటల్ ? 15 వేల కోట్ల ఐపీఓ.. సెబీకి పత్రాలు దాఖలు

టాటా సన్స్‌కు 93 శాతం వాటా ఉంది.

సెబీ నుంచి ఆమోదం పొంది పబ్లిక్ ఇష్యూకు వస్తే.. ఫైనాన్షియల్ సెక్టార్‌లో అతిపెద్ద ఐపీఓగా టాటా క్యాపిటల్ నిలవనుంది. టాటా గ్రూపు నుంచి ఇటీవల కాలంలో వస్తున్న రెండో అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలవనుంది. అంతకుముందు టాటా టెక్నాలజీస్ (2023 నవంబరు) షేరు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు అయ్యింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో టాటా క్యాపిటల్ రూ.18,178 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. రూ.3,150 కోట్ల లాభాన్ని ఆర్జించింది. లోన్ బుక్ రూ.లక్ష కోట్లు దాటింది.

## మరింత సాయానికి మేం సిద్ధం

వారితో చర్చించారు. ధ్యానముద్రలో ఉన్న సారనాథ్ బుద్ధ విగ్రహాన్ని థాయ్ రాజుకు, డోక్రా మయూర విగ్రహాన్ని ఆ దేశ ప్రధాని షినవాత్రకు మోదీ బహూకరించారు. బుద్ధుడు పడుకొని విశ్రాంతి తీసుకుంటున్నట్లు 46 మీటర్ల భారీ విగ్రహం ఉండే ప్రఖ్యాత వాట్ ఫో ఆలయాన్ని షినవాత్రతో కలిసి మోదీ సందర్శించారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెల్లడించారు. నగరానికి నలువైపులా డంప్ యార్డులు ఉండాలని కోరారు. నగరంలోని చెత్తనంతటినీ బాలాజీనగర్ పంపిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని ఆయన కోరారు.

## వచ్చే ఎన్నికల్లో రాబోయేది వైఎస్ఆర్సిపి ప్రభుత్వమే

### నాయకులు, కార్యకర్తలతో నేదురుమల్లి భేటీ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 5)

వాకాడులోని నేదురుమల్లి నివాసంలో శనివారం వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌తో కోట, వాకాడు, చిట్టమూరు, సైదాపురం మండలాల నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని ఉద్దేశించి రామ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రోజురోజుకి వైఎస్ఆర్సిపి ప్రజాదరణ పొందుతుందని, ప్రజలు ఇప్పుడే బాగా అర్థం చేసుకొని వైఎస్ఆర్సిపి పార్టీకి బలోపేతానికి అన్ని విధాల ముందుకొస్తున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వ పతనానికి దగ్గరలో ఉందని ఇప్పటికే తెలిసిపోయిందని రామ్ కుమార్‌రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వాకాడు ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, వాకాటి జనార్ధన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ నాయుడు, నాగూర్ రెడ్డి, డి సుబ్రహ్మణ్యం రెడ్డి, గూడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, శేషు రెడ్డి పరంధామ్,రెడ్డి, కస్తూరి రెడ్డి, వాకాటి రవి, తదితరులు ఉన్నారు.







## ఆరేళ్ళకు నూరేళ్ళు నిండే... గుర్తు తెలియని వాహనం ఢీకొని బాలుడు మృతి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 5)

మార్కాపురం మండలం తిప్పాయపాలెం గ్రామంలో రోడ్డు దాటుతున్న బాలుడు అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు తిపాయపాలెం గ్రామానికి చెందిన కోడె శివ కాశి (10) గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో సదరు బాలుడిని కంభం వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలుడు కోడె శివ కాశీ కంభం పట్టణం గౌతమి స్కూల్ లో 7వ తరగతి చదువుతూ శ్రీరామ నవమి పండుగ సందర్భంగా సెలవుల పై ఇంటికి వచ్చారు. శనివారం ఉదయం తోటకు వెళ్తూ రోడ్డు దాడుతున సమయం లో గుర్తు తెలియని వాహనం డీ కొని మృతి చెందాడు. వాహనం వెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారతదేశానికి ఆదర్శవంతులు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రావు

### ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 5)

భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అధ్యక్షతన తెదేపా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం బాబూ జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని భారతదేశానికి బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవని అభివర్ణించారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, స్వాతంత్ర్య ఉద్యమంలోనూ. స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని తన జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ ఆశించిన సమాజాన్ని నిర్మిద్దామని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ తెలిపారు. రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ గొనుగుంట్ల కోటేశ్వరరావు,డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వర రావు, టిడిపి రాష్ట్ర రైతు సంఘం నాయకులు గొట్టిపాటి జనార్ధన్ బాబు, పల్నాడు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, తెలుగు యువత అధ్యక్షులు కోటిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ తదితర టిడిపి అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ యువ నాయకుడు కాలేషా జన్మదిన వేడుకలు






(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 5)

పొదిలి పట్టణ టిడిపి యువ నాయకుడు షేక్ కాలేషా జన్మదిన వేడుకలు స్నేహితుల మధ్య ఘనంగా జరిగాయి. శనివారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆట స్థల ఆవరణలో, నవాబ్‌మిట్ట సెంటర్ నందు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి స్వయంగా అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, తెలుగు యువత షేక్ రసూల్, షేక్ రబ్బానీ, లోహింద్రబాబు, రఫి, జహీర్, జమీర్, శ్రీకాంత్, మహబూబ్ భాష, మొహమ్మద్, మస్తాన్, హమ్మద్, తదితరులు పాల్గొని కాలేషాకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.







షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో అధికారుల తీరుపై దళిత నాయకుల ధిక్కారం

## ప్రభుత్వం లక్షన్నర రూపాయలు ఇచ్చినా భోజన ఏర్పాట్లు చేయక పోవడంపై ఆగ్రహం
## అంబేద్కర్ జయంతికి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలి
## ఆహ్వానం కార్డులో దళిత మంత్రి స్వామి పేరు లేకపోవడంపై నిరసన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)

మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకల్లో సాంఘిక సంక్షేమ అధికారుల తీరుపై దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య నిప్పులు చెరిగారు. శనివారం ఒంగోలు పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ప్రభుత్వం జగజ్జీవన్ రామ్ జయంతిని అధికారికంగా నిర్వహించింది. సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాట్లాడిన దళిత నాయకుల్లో ధిక్కార స్వరం వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రంలో జరిపే జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు 1,50,000 రూపాయలు కేటాయించింది. సాంఘిక సంక్షేమ అధికారులు హాస్టల్ విద్యార్థులు తీసుకొచ్చి సభలో కూర్చోబెట్టారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రజల్ని తీసుకురావటంలో విఫలమయ్యారు. ఇవన్నీ చూసిన దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య డిడి లక్ష్మా నాయక్ శల్య సారథ్యంపై నిప్పులు చెరిగారు. రాష్ట్ర ప్రభుత్వం దశాబ్దాలుగా అంబేద్కర్ జయంతినీ, కొన్నేళ్లుగా జగజ్జీవన్ రామ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఈ రెండు జయంతుల్లో ఎస్సీ ఎస్టీ ప్రజలతో జిల్లా అధికారులు సహపంక్తి భోజనం చేసే వారన్నారు. ఈ రెండు జయంతుల్లో అధికారులు దళిత ప్రజలకు వ్యవస్థ పట్ల నమ్మకం కలిగించే వారన్నారు. నిమ్న వర్గాల ప్రజలతో అలాయ్ బలాయ్ లా మమేకం అయ్యేవారన్నారు. లక్ష్మా నాయక్ డిడి గా వచ్చాక సహపంక్తి భోజనాలు ఆపేసారన్నారు. అంటరానితనపు అవమానాలు అంటే ఏమిటో తెలియని ఎస్టి సుగాలి తెగకి చెందిన లక్ష్మా నాయక్ జిల్లా అధికారులకు ఎస్సీ ప్రజలకు మధ్య అంటరాని గీత గీసారన్నారు. లక్ష్మా నాయక్ డిప్యూటీ డైరెక్టర్ గా వచ్చాక దళిత ప్రజలకు జిల్లా అధికారులకు మధ్య దూరం పెరిగిందన్నారు. అంబేద్కర్ జయంతికి భోజనం ఏర్పాట్లు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సహపంక్తి భోజన స్ఫూర్తి గురించి మాట్లాడిన నీలం నాగేంద్రరావుకు జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ తన చేత్తో మంచినీరు అందించారు. ఆహ్వానం కార్డులో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి జిల్లాకు చెందిన శాసనసభ్యుడు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేరు లేకపోవడంపై నీలం నాగేంద్రరావు నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలో మరో ఇద్దరు ఎస్సీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎమ్మెల్యేల పేర్లు లేకుండా ఆహ్వాన పత్రం (తరువాయి 4లో...)

# ఆస్తి కోసం రామకోటయ్య దౌర్జన్యం

## యర్రగొండపాలెంలో అన్నదమ్ముల జాయింట్ షాపు విషయంలో ఘర్షణ
## మరదలుకు వాటా ఇవ్వకుండా బావ నక్కజిత్తులు
## అచ్యుత సుజాత, ఆమె కుమారుడు చరణ్ పై బావ రామకోటయ్యతో పాటు కుటుంబ సభ్యుల దాడి
## ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న చరణ్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 5)

యర్రగొండపాలెం పట్టణంలో రియల్ ఎస్టేట్ ఆస్తి వివాదం మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. రెండేళ్ల క్రితం యర్రగొండ పాలెంనకు చెందిన అచ్యుత ఆదినారాయణను దుండగులు హత్య చేసిన ఘటన స్థానికులను కలచివేసిన సంగతి తెలిసిందే. అయితే, ఆదినారాయణ మృతి అనంతరం అతనికి చెందిన ఆస్తుల పై అతని భార్య అచ్యుత సుజాతకు న్యాయం జరగలేదన్న ఆవేదన ప్రస్తుతం మరింత తీవ్రంగా మారింది. అచ్యుత ఆదినారాయణ తన అన్న రామకోటయ్యతో కలసి యర్రగొండపాలెం పట్టణంలో ఒక సెంటర్లో షాపు నిర్వహించేవాడు. ఆయన మరణం అనంతరం ఆ షాపును పంచుకునే విషయంలో అచ్యుత సుజాతకు న్యాయం జరగకపోవడమే కాకుండా, ఆస్తి పై హక్కు కోరి పోలీసులను ఆశ్రయించినప్పటికీ పరిష్కారం జరగలేదు. రెండు సార్లు యర్రగొండపాలెం ఎస్ఐ కార్యాలయాన్ని సంప్రదించినా సుజాతకు న్యాయం జరిగిన దాఖలాలు లేవు. ఇప్పటి వరకు న్యాయం చేయని బావ రామకోటయ్య, అతని కుమారుడు శ్రీనాథ్, ఇతర బంధువులు కలిసి శనివారం సుజాతను రోడ్డుపై దుర్భాషలాడి, గాయాలు కలిగేలా దాడి చేశారు. ఆమె కుమారుడు చరణ్‌ను కూడా తోసి పారేసినట్టు తీవ్రంగా గాయపరిచినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రస్తుతం చరణ్ యర్రగొండపాలెంలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. సంఘటనా స్థలంలో ఉన్న (తరువాయి 4లో...)



# మహానేత బాబూ జగ్జీవన్ రామ్

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)

సామాజిక న్యాయం, సాధికారత కోసం పోరాటం చేసిన మహానేత బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని శనివారం ఉదయం ఒంగోలు నెల్లూరు బస్టాండ్ సెంటర్, కలెక్టర్ కార్యాలయ కూడలి వద్ద ఉన్న ఆయన విగ్రహాలకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసన సభ్యులు బి ఎన్ విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, పలు దళిత సంఘాల నేతలు, జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకరులతో మాట్లాడుతూ దేశాభివృద్ధిలో జగ్జీవన్ రామ్ పాత్ర ఎనలేనిదన్నారు. వివక్షను ధైర్యంగా ఎదుర్కొని ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయన జీవితం మనందరికి ఆదర్శప్రాయమన్నారు. సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ఎన్నో శాఖలకు మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆహార భద్రత కల్పించే విషయంలో ఆయన చేసిన కృషి ఎంతో ఉందన్నారు. నేటి యువత జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఒంగోలు నగర మేయర్ మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నేత జగ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ (తరువాయి 4లో...)

# ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 5)

బింగినపల్లి గ్రామంలో ఎపి టూరిజం కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ నుకసాని బాలాజీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. కొండపి నియోజకవర్గం, సింగరాయకొండ మండలం, బింగినపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎపి టూరిజం కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ నుకసాని బాలాజీలతో కలసి ప్రారంభించారు. అనంతరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎపి టూరిజం కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ నుకసాని బాలాజీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు గజ మాలతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఎపి టూరిజం కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ నుకసాని బాలాజీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ మెడికల్ క్యాంపులో 9 విభాగాలకు సంబంధించిన వైద్యులను తీసుకువచ్చి గ్రామస్తులకు అవసరమైన మెడికల్ చెకప్ చేయడం సంతోషదాయకమన్నారు. సుమారు 800 మంది ప్రజలు ఈ మెడికల్ క్యాంపు రావడం జరిగింది, వీరంతా ఈ మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు తెలియచేయడమేమనగా హెల్త్ చెకప్ అనేది చాల ముఖ్యమని, ప్రతి ఒక్కరు ముందస్తుగా వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఈ మెడికల్ క్యాంపుకు (తరువాయి 4లో...)



## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 5)**

నెల్లూరు వైఎస్ఆర్సిపి సిటీ ఆఫీసులో స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని వైసీపీ నేతలతో కలిసి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ జాతికి చేసిన సేవలను చంద్రశేఖర్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉప ప్రధానిగా, రక్షణ శాఖ మంత్రిగా దేశానికి బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సేవలందించారని తెలిపారు. అణగారిణ వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ప్రభుత్వం సమతా దివాస్ గా నిర్వహిస్తూ ఆయనకు ఘనమైన నివాళి అర్పిస్తుందని తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 5)**

నగరంలోని వేదయపాలెంలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి శనివారం టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, పలువురు ప్రముఖులు

ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. భారత మాజీ ఉప ప్రధానిగా ఆయన సేవలు చిరస్మరణీయం అని తెలిపారు.

## శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




**(షణ్ముఖ వెలుగు, కంధుకూరు, ఏప్రిల్ 5)**

శ్రీరామనవమి పర్వ దినాన్ని ప్రతి ఒక్కళ్ళు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. పరిపాలనలో ఆదర్శాన్ని, కుటుంబంలో బంధాలను బంధుత్వాలను ఆదర్శంగా చూపిన శ్రీరామచంద్రమూర్తి మనందరికీ ఆదర్శమని అటువంటి శ్రీరాముని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



విచ్చేసిన వైద్యులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఎపి టూరిజం కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ నుకసాని బాలాజీ మాట్లాడుతూ ఈ గ్రామంలో పార్టీలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ, పేద వర్గాల ప్రజలకు అవసరమైన ఇళ్ళ పట్టాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు త్రాగునీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుచున్నదన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో విజయవాడకు చెందినా వినీల హాస్పిటల్, ఒంగోలుకు చెందిన కిమ్స్ హాస్పిటల్ వైద్యులు పాల్గొని గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.







## మహానేత బాబూ జగ్జీవన్ రామ్

అధికారి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్‌డిఓ లక్ష్మి ప్రసన్న, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, ఎస్‌సి కార్పోరేషన్ ఈఈ అర్జున్ నాయక్, ఒంగోలు మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అంజల, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ఆస్తి కోసం రామకోటయ్య దౌర్జన్యం

పోలీసులు పరిస్థితిని చక్కదిద్దే బదులు మౌనంగా చూడడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఈ దాడిపై పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భర్త చనిపోయాక కుటుంబాన్ని పోషిస్తున్న మహిళపై చేయి చేసుకోవడం, బంధువులతో కలిసి దాడికి దిగడం అమానుషం అంటూ వారు తీవ్రంగా స్పందించారు. ఇది మహిళా హక్కుల పై చేసిన దాడి అని అభివర్ణిస్తున్నారు. తక్షణమే ఆమెకు న్యాయం చేయాలంటూ పలువురు స్థానిక మహిళలు పోలీస్ స్టేషన్లో ధర్నాకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం అచ్యుత సుజాత తీవ్ర మానసిక వేదనలో ఉన్నారు. తన భర్తను కోల్పోయిన బాధ ఇప్పటికీ మరవలేకపోతున్నానని, ఇప్పుడు బావ చేతిలో శారీరక దాడికి కూడా గురవ్వాల్సి వస్తుందా అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనపై ఎర్రగొండపాలెం పోలీసు శాఖ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి మరి...!

## మహాలక్ష్మమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 5)**

ఉగాది పండుగ వారోత్సవాల్లో భాగంగా శనివారం 44వ డివిజన్ చాకలి వీధిలోని మహాలక్ష్మమ్మ ఆలయంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, వైసిపి నాయకులు బాలకృష్ణారెడ్డి, మీరా, షఫీ, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో అధికారుల తీరుపై దళిత నాయకుల ధిక్కారం

ప్రచురించటంపై నాగేంద్ర మండిపడ్డారు. ప్రభుత్వ అధికారిక జయంతి సభలో 10 మంది సామాజిక కార్యకర్తలు కూడా రాలేదంటే సాంఘిక సంక్షేమ శాఖ పనితీరు ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు. 100 మంది కూడా హాజరు కాని సభలో కేవలం సమోసా, బ్రెడ్డు పెట్టి 1,50,000 ఖర్చు చూపిస్తారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, దళిత నాయకులు కాకుమాను రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 5)**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను సాంఘ్షిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. తొలుత బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం కోసం పోరాడి బడుగు బలహీన వర్గాల ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన గొప్ప సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఎందరో మహనీయులు ఎన్నో అవమానాలు, ఇబ్బందులను అధిగమించి ఉన్నతస్థానాల్లో అందరికి ఆదర్శంగా నిలిచారని, దేశం కోసం త్యాగాలు చేశారని, వీరిని ఆదర్శంగా తీసుకుని ఎన్ని కష్టాలెదురైనా బాగా చదువుకుని తమ హక్కులు సాధించుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లాలో సుమారు 30శాతం ఎస్సీ, ఎస్టీల జనాభా వున్నారని, వీరి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. సుమారు పదివేల మంది గిరిజనులు ఆధార్ కార్డులు లేకుండా వున్నారని, వీరందరికి ఆధార్ కార్డులు ఇప్పించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మరో ఆరునెలల్లోగా ఆధార్‌కార్డులు ఇప్పించాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ విషయమై పలు సంఘాల నాయకులు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఎస్సీ, ఎస్టీల్లో బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నన్సీల నివారణకు, అక్షరాస్యత పెంపొందించుకునేందుకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. బాబు జగ్జీవన్‌రాం, జ్యోతిరావుపూలే, అంబేద్కర్ వంటి మహనీయుల స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి జిల్లా యంత్రాగానికి సహకారం అందించాలని కోరారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ మహనీయులు చరిత్ర తెలుసుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో చరిత్రలో తమకు ఒక ప్రత్యేకస్థానం సాధించాలనే పట్టుదల, కార్యదక్షత విద్యార్థులు అలవరచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేవలం చదువు, ఉద్యోగాలు మాత్రమే కాకుండా ప్రతిఒక్కరూ సమాజ హితం కోసం పనిచేయాలన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఉపయోగించుకుని పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా రాణించాలన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని పలు సంఘాల నాయకులను కోరారు. ఈ చట్టం ఎటువంటి రక్షణ కల్పిస్తుందో వివరించాలన్నారు. తొలుత పలు సంఘాల నాయకులు జగ్జీవన్ రాం జీవిత విశేషాలు, రాజకీయంగా ఆయన ఎదిగిన తీరు, దేశానికి, బడుగు బలహీనవర్గాలకు ఆయన చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసులు, విద్యార్థినిలు, పలు సంఘాల నేతలు పాల్గొన్నారు.

## వివేకానంద హై స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 5)**

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలోని వివేకానంద హై స్కూల్ 32వ వార్షికోత్సవ వేడుకలకు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామ సుబ్బారెడ్డి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కి ప్రత్యేకంగా స్వాగతం పలికారు. అనంతరం అపుస్మా నేతలతో కలిసి.. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వివేకానంద స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. చుట్టుపక్కల ఉన్న కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా1500 మంది విద్యార్థులతో వివేకానంద హై స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుండడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా కో కరికులం యాక్టివిటీస్ నుతక్కువ ఫీజులతో అందిస్తుండడంవివేకానంద స్కూల్ అభివృద్ధికి కారణమన్నారు. పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటుగా కంప్యూటర్ విద్య, పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల అభివృద్ధికి అన్ని విధాల స్కూల్ యాజమాన్యం సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపుస్మా స్టేట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి, అపుస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్, ప్రాసమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# బడుగు బలహీన వర్గాల వివక్ష మరెవరు ఎదుర్కోకూడదనేది

## జగజ్జీవన్ రామ్ ఆకాంక్ష

## ఆయన ఆశయాలను కొనసాగిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు ఏప్రిల్ 5)

తాను చూసిన వివక్ష భావితరాలకు ఉండకూడదన్న బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనునిత్యం శ్రమిస్తున్నారని జనసేన పార్టీ నాయకుడు గనుకుల కిషోర్ అన్నారు. శనివారం మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని వేదయపాలెంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సాంఘిక సంస్కర్త, అణగారిన వర్గాల కోసం ఇండియన్ డిప్రెజ్డ్ లీగ్ ప్రారంభించి బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి పోరాడిన బాబు జగజీవన్ రావు జయంతి సందర్భంగా మహాత్ముని స్మరిస్తూజసేన పార్టీ తరపున ఘన నివాళు లర్పిస్తున్నామన్నారు. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి ఎంతో అభ్యున్నతి సాధించి దేశానికి 30 సంవత్సరాలు పైగా క్యాబినెట్లో మంత్రి పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. దేశ వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రక్షణ మంత్రి గాను ఆహారపు కొరత ఉన్నప్పుడు హరిత విప్లవం, ఆధునిక వ్యవసాయాన్ని దేశానికి పరిచయం చేసి కీలకంగా వ్యవహరించిన వారి జాతికి చేసిన స్ఫూర్తి ని ముందుకు తీసుకెళ్తామని జనసేన పార్టీ తరఫున తెలుపుతున్నాం. సరిగ్గా రెండు సంవత్సరాల ముందు నెల్లూరు జిల్లా,సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు లో పదివేల రూపాయలు అప్పు తీసుకొని చెల్లించలేదన్న కారణంగా దళిత యువతి ను వివస్త్ర ను చేసి కొట్టిన వైసిపి ప్రభుత్వం విష వైఖరి తో దళితులపై అన్యాయంగా కేసులు బనాయించి ఇబ్బందులు పాలు చేసిందన్నారు. నీరు, గాలి, ఆహారం పల్లెలకు దారులు అనేవి కనీస హక్కులుగా భావించి పోరాడుతున్న మా పవన్ కళ్యాణ్ ,పౌరసరఫరాల శాఖ ద్వారా వెనకబడిన వర్గాలకు ఎంతో సహాయం కొరకు కృషి చేస్తున్న నాదెండ్ల మనోహర్, ఇల్లు లేని పేదలు ఉండకూడదని నరేంద్ర మోడీ, చంద్రబాబునాయుడు , మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ నాణ్యమైన ఇల్లు నిర్మిస్తూ మాకు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పాటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్‌తో పాటు సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, పట్టణ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, 16 వ డివిజన్ నాయకుడు నరహరి, 42, 21వ డివిజన్ నాయకుడు శరవణ, పార్టీ నాయకులు పవన్, శ్రీను, నను, ప్రకాష్, వాసిమ్, ఫిరోజ్, సయెద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు, సంఘ సంస్కర్త బాబు జగజీవన్ రామ్




(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, ఏప్రిల్ 5)

ఆదర్శప్రాయుడు, గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ అని ఎంపీడీవో గోవర్ధన్ అన్నారు. శనివార ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం నందు జరిగిన బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళుల అర్పించారు. బాబు జగజీవన్ రామ్ రక్షణ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రిగా దేశ ప్రజలకు ఎనలేని సేవ చేశారని కొనియాడారు. పరిపాలన దక్షత కలిగిన బాబు జగజీవన్ రామ్ 45 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవుల్లో పనిచేసే అణగారిన వర్గాల అభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లింలకు చంద్రబాబు వెన్నుపోటు

### వక్ఫ్ బిల్లుని ముస్లిం సమాజం ముక్త కంఠంతో వ్యతిరేకించింది
### అయినా చంద్రబాబు మద్దతు తెలిపి ముస్లింలను మోసగించారు
### డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా
### వైసీపీ మద్దతిచ్చిందంటూ తప్పుడు ప్రచారం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 5)




దేశ వ్యాప్తంగా ముస్లిం సమాజం వ్యతిరేకిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలకడం ద్వారా చంద్రబాబు చరిత్రహీనుడిగా నిలిచిపోతున్నారని మాజీ డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు వైయస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్దమైన బిల్లు ఆమోదం పొందేందుకు పూర్తి సహకారాన్ని అందించిన చంద్రబాబు ముస్లింల పట్ల తన వ్యతిరేక వైఖరిని చాటుకున్నారని మండిపడ్డారు. వక్ఫ్ భూములను కాజేసే కుట్రలో తెలుగుదేశం పార్టీ భాగస్వామి అయ్యిందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు అమ్మెండ్మెంట్ బిల్లును కూటమి ప్రభుత్వం అనుకూలంగా ఓటు వేసి ముస్లింలకు తీరని ద్రోహం చేశారని..భవిష్యత్తులో టీడీపీ,జనసేనలకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉంటారని, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహమ్మద్ తెలియజేసారు. లోక్ సభ, రాజ్యసభలో వక్ఫ్ సవరణ చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధంగా ముస్లింల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన బిజెపి, టిడిపి, జనసేన వాటికి మద్దతుగా నిలిచిన మతతత్వ పార్టీలకు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ హంజా హుస్సేనీ అన్నారు. వక్ఫ్ భూములను అన్యాక్రాంతం చేయడం కోసం నల్ల చట్టాన్ని ప్రవేశపెట్టి ముస్లింలను దగా చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు ఎంతో దూరంలో లేదని మండిపడ్డారు. ఎవడి అబ్బ సొత్తు అని మీరు మా భూములను పేదలకు పంచుతామని అంటుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మీ పరిపాలనలో హిందూ సోదర సోదరీమణులకే న్యాయం జరగట్లేదని, మరి ముస్లింల విద్వేషులైనటువంటి మీరు ముస్లింలకు మేలు చేస్తారంటే నమ్మేస్థితిలో ఎవరు లేరని అన్నారు. ముస్లింలకు జరిగిన అన్యాయం పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. బిల్లును వాపసు తీసుకునే వరకు మా పోరాటం ఆగదని, దేనికైనా సిద్ధం అని రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు హంజా హుస్సేనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ హంజా హుస్సేనీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖలీల్ అహ్మద్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సిద్దిక్, కార్పొరేటర్లు కరిముల్లా, సత్తార్, రాష్ట్ర అధికార ప్రతినిధి మైనారిటీ విభాగం సయ్యద్ సలీం, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ మునవర్, సయ్యద్ అలీం, షాకీర్, షేక్ మీరా, షేక్ హంషీద్ అలీ, రావూఫ్, జాకీర్, అలీమ్, అబ్దుల్ రజాక్, గయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కాకాణీ ఏ గూట్లో దాక్కున్నావ్
## కేసులకు అదరనన్నావ్..అరెస్టులకు బెదరనన్నావ్...ఇప్పుడు ఏమైపోయావ్

### దేశంలోనే ఉన్నావా...విమానం ఎక్కి ఉడాయించావా
### దుబాయ్‌లో దాక్కున్నావని మీ వైసీపీ నేతలే చెబుతున్నారు..నిజమేనా
### అక్రమ మైనింగ్‌తో వందల కోట్లు దోచేసిన నువ్వు ఫలితం అనుభవించక తప్పదు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 5)

కాకాణి ఏ గూట్లో నువ్వు దాక్కున్నావ్ అంటూ టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. వైసీపీ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెలరేగిపోయారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో పంచభూతాలను దోచేశారన్నారు. పొదలకూరు మండలం తాటిపర్తి రుస్తుం మైన్‌లో జరిగిన అక్రమ మైనింగ్‌ను అప్పటి ప్రతిపక్ష నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మీడియా సాక్షిగా ప్రజల ముందుపెట్టారన్నారు. మైనింగ్‌లో భాగంగా భారీ ఎత్తున పేలుడు పదార్థాలతో చేసిన బ్లాస్టింగ్‌లతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నామని గిరిజనులు వేడుకున్నా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. అమాయక గిరిజనుల ప్రాణాలను పణంగా పెట్టి మైనింగ్ కొనసాగించారు. ప్రశ్నించిన వారిపై తమ ప్రతాపం చూపించారు. సోమిరెడ్డి మైన్ సందర్శించినప్పుడు రిగ్ బ్లాస్టింగ్ మిషన్, ప్రొక్లెయిన్లు, డంపర్లు, పేలుడు పదార్థాలు వెలుగుజూశాయి. కాకాణి ఆధ్వర్యంలో జరిగిన వేలాది టన్నుల క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ పై అధికారులు చేసిన ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టారు. మొన్నటి దాకా కేసులను ఎదుర్కొంటానని కాకాణి గోవర్ధన్ రెడ్డి జబ్బలు చరిచాడు..ప్రెస్ మీట్లు పెట్టి రోజుకో రీతిలో రెచ్చిపోయాడు.




సింహపురి సింహాన్ని అన్ని ప్రగల్భాలు పలికాడు..తీరా పోలీసులు నోటీసులు ఇవ్వగానే పత్తాలేకుండా పారిపోయాడన్నారు. నోటీసుకే బెదిరిపోయిన కాకాణి వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఆ పార్టీ కార్యకర్తలకు ఏం సమాధానం చెబుతాడు..ఏం భరోసా కల్పిస్తాడన్నారు. అసలు దేశంలో ఉన్నాడా..విదేశాలకు పారిపోయాడా..హాంకాంగ్, సింగపూర్ లాంటి దేశాల్లో దాక్కున్నాడా అని టీడీపీ నేతలు దుయ్యబట్టారు. నెల్లూరులో ఒక ఫొటో పెడతాడు..హైదరాబాద్‌లో మరో ఫొటో పెడతాడు. చిక్కడు దొరకడులా మాయమైపోతాడు.. కలుగులో ఎలుక దాక్కున్నట్టు దాక్కుని...అప్పుడప్పుడు బయటకు వచ్చి వాట్సాప్‌లో తొంగి చూచిపోతున్నాడన్నారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి తలకాయలు మార్చడం కాకాణికి మొదటి నుంచి అలవాటే అన్నారు. ఇప్పుడూ అదే అలవాటును కొనసాగిస్తున్నట్టున్నాడన్నారు. ఒక రాజకీయ నాయకుడిగా ప్రజల్లో చెలామణి కావాలంటే వెంటనే పోలీసుల ఎదుట లొంగిపోయి కేసులను న్యాయబద్ధంగా ఎదుర్కోవాలని హితవు పలుకుతున్నామన్నారు.

కాకాణి వెంటనే కలుగులో నుంచి బయటకు రాకపోతే పోలీసులు నాదస్వరం ఊదైనా బయటకు తేవడం ఖాయమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు లెక్కకు మించి పాపాలు చేసి ఇప్పుడు దాక్కోవడం నాయకుడి లక్షణం కాదని కాకాణి గుర్తుంచుకోవాలన్నారు. కరోనా ప్యాలెస్ లో ఖాళీగా కూర్చుని నిత్యం ప్రెస్ మీట్లు పెడతాడు...పిట్టలదొర మాదిరిగా నోటికొచ్చినట్టు అనర్గళంగా మాట్లాడుతాడు..ఇప్పుడేమో పోలీసులు నోటీసులివ్వగానే తుస్సుమన్నాడన్నారు. కాకాణి ప్రగల్భాలు విన్న ప్రజలు ఇప్పుడు ఆయన పారిపోవడం చూసి నవ్వుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో విలువలు లేని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది... కాకాణి గోవర్ధన్‌రెడ్డి తర్వాతే...సర్వేపల్లి నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కాకాణి హయాంలో అనేక నేరాలు ఘోరాలు జరిగాయి. అధికార అహంకారంతో చెలరేగిపోయాడు..అక్రమ కేసులు, ఆస్తుల విధ్వంసంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాడు. ఇప్పుడేమో ఒక్క కేసుకే మాయమైపోయాడు. వరదాపురం రుస్తుం మైన్‌లో అక్రమ మైనింగ్ జరగకుండానే సోమిరెడ్డి సత్యాగ్రహం చేశారా... గుమ్మడికాయల దొంగలు ఎవరంటే..వైసీపీ నాయకులు భుజాలు తడుముకుంటున్నారు. మగోడిని, మొనగాణ్ణి అనే బీరాలు పలికే కాకాణి ఇలా పారిపోతాడని మేం అనుకోలేదన్నారు. వైసీపీ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణికి తెలియకుండా చీమైనా కుట్టే పరిస్థితి లేదు..అలాంటిది అక్రమ మైనింగ్ విషయం ఆయనకు తెలియదనడం హాస్యాస్పదమన్నారు. ఈ సమావేశంలో తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమనాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, సర్వేపల్లి ఏఎంసీ చైర్మన్, గాలి రామకృష్ణారెడ్డి, కనుపూరు కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వర్దినేని మస్తాన్ నాయుడు, సీనియర్ నాయకుడు పొన్నూరు రామకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 5)

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు నెల్లూరు నగరం పరిధిలోని మైపాడు గేట్ సెంటర్ వద్ద ఏర్పాటు చేయబడిన బిజేపీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం బిజేపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు గుత్తా అశోక్ నాయుడు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ బయలుదేరి ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ముగిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పాల్గొంటారన్నారు. కావున పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్






(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 5)

స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు కూటమి నాయకులు శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగుతుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో అట్టడుగు వర్గాలను ఆదుకుంటూ పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి న్యాయం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు లెనిన్, జనసేన నాయకులు శ్రీనివాసరావు, పెమ్మసాని నాగేశ్వరరావు, సురేష్ బాబు, దాసయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెం నియోజకవర్గం ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 5)



నియోజకవర్గ ప్రజలందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాల కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అపూర్వమైనది అని, ఆ బంధం తర తరాలకు ఆదర్శనీయమైనదని అన్నారు. సీతారాముల ఆశీస్సులు యర్రగొండపాలెం నియోజకవర్గం ప్రజల పై ఉండాలని ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని ఆయన కోరారు.

## శ్రీరామనవమి ప్రజల జీవితాల్లో సుఖశాంతులు నింపాలి

### మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 5)

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు మాజీ ఏపీఐఐసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామనవమి పండగ ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలను, సుఖ శాంతులను, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆదర్శ వ్యక్తిత్వం, మర్యాద పురుషోత్తముడైన శ్రీరాముడు జీవితం భారతీయులందరికీ ఆదర్శం. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ధర్మాన్ని నిక్కచ్చిగా పాటించడం శ్రీరామచంద్రుడి జీవితం నుంచి మనకు లభించే అతి ముఖ్యమైన పాఠం. ఈ ఆదర్శాన్ని మనకు గుర్తు చేసే పండగే శ్రీరామనవమి అని జంకే వెంకట రెడ్డి పేర్కొన్నారు. జైశ్రీరామ్ నినాదంతో తన సందేశాన్ని తెలిపారు.


## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 5)

స్థానిక తెలుగుదేశం పార్టీ ఆఫీసులో శనివారం మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు అధ్యక్షతన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అనుమోలు సాంబశివరావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు మరియు రాజకీయ నాయకుడు, వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశారు, భారతదేశ ఉప ప్రధానిగా కూడా పని చేశారు ఆయన భారత రక్షణ శాఖ మంత్రిగా కీలక పాత్ర పోషించాడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్ మండల టిడిపి నాయకులు పల్లపోతు రమేష్ బాబు, మండవ మురళీమోహన్, మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, చీడిపోతూ శ్రీకాంత్, గంధం నరసయ్య, ఎండ్లూరి ఆదాము, చుండి సింగయ్య, చుండి రాజేష్, చుండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించిన సిపిఐ నాయకులు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 5)

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలు సందర్భంగా పట్టణంలోని చర్చి సెంటర్లో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రావు కాంస్య విగ్రహానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేసి వారి శ్రేయస్సు కోసం ముందుకు నడిచిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు అని అన్నారు. 28 సంవత్సరాలకే ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి వంటి ఉన్నత స్థానాలను పొందిన వ్యక్తి అని కొనియాడారు. దేశానికి చేసిన ఆయన సేవలు మరువలేనివని బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలంటే ఆయనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొండేపి నియోజకవర్గ కార్యదర్శి కే.వీరా రెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్, సిపిఐ కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, నాయకులు బొల్లోజుల బాల బ్రహ్మాచారి, ఉప్పుటూరి మాధవరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాడిన యోధుడు బాబూ జగ్జీవన్ రామ్

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)

స్వాతంత్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని, విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే కుల వివక్షతను ఎదుర్కొని సమాజ అభ్యున్నతి కోసం కృషి చేసారన్నారు. ఆయన జీవితాన్ని సామాజిక న్యాయం, రైతుల సంక్షేమం, దేశ అబివృద్ధికి అంకితం చేసారన్నారు. అతి చిన్న వయస్సులోనే శాసన సభ్యులుగా ఎన్నిక కావడం జరిగిందని, 8 సార్లు పార్లమెంట్ సభ్యులుగా పనిచేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. మరణించే వరకు దేశ సేవకు, సమాజ అభ్యున్నతి కోసం కృషి చేసారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఎన్నో ఏళ్ల పాటు జైలు జీవితం గడిపారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించి దళితుల హక్కుల కోసం పోరాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. అతి పిన్న వయస్సులోనే భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆ శాఖ ను సమర్ధవంతగా ముందుకు నడిపి దేశానికి ఆహార భద్రత కల్పించారు. 1971 ఇండో పాక్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారు. షెడ్యూల్ కులాల అభ్యున్నతికి దళితుల హక్కులను రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలకు అవసరమైన మరమ్మతులు చేయడం జరుగుచున్నదన్నారు. అలాగే సంక్షేమ వసతి గృహాల్లో చదువుచున్న విద్యార్థులకు ముఖ్యమంగా బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి సుదీర్ఘకాలం పాటు పార్లమెంట్లో వివిధ మంత్రిత్వ శాఖలో సేవలందించారన్నారు. జాతీయ భద్రత, ఆహార భద్రత నెలకొల్పడంలో ఆయన పాత్ర వెలకట్టలేనిదన్నారు. పట్టుదల, ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అభివర్ణించారు. స్వతంత్ర సమర యోధుడిగా ఆయన చేసిన పోరాటం, రాజ్యాంగ అమలులో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలు ఆదర్శనీయమని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో జిల్లా యంత్రాంగం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ మహోన్నతమైన వ్యక్తి, స్వయం కృషితో ఎదిగిన వ్యక్తి అని, ఆయన ఏ పదవి చేపట్టినా సమర్ధవంతంగా నిర్వర్తించి అందరి మన్ననలు పోదారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమసమాజ స్థాపనకు ఆయన కన్నకలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు మాట్లాడుతూ, భారత ఉపప్రధాని స్థాయికి ఎదిగారంటే.. ఆయన అకుంఠిత దీక్ష, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనం అని చెప్పవచ్చన్నారు. బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలుచేసారన్నారు. బాబు జగజ్జీవన్ రావ్ సేవలను మనం గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నేతలతో కలసి డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు దళిత సంఘాల నేతలు బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, జిల్లా అధికారులు, జిల్లాకు చెందిన పలువురు దళిత సంఘాల నేతలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 5)

మాచర్ల పట్టణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పాత మాదిగ పల్లె నుండి ర్యాలీగా బయలుదేరి మెయిన్ రోడ్ లోని బాబు జగజీవన్ రావు విగ్రహం వరకు చేరుకొని ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలతో అలంకరించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల మండల అధ్యక్షులు మాచర్ల రూబెన్ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసి పూలమాలను అలంకరించారు ఈ కార్యక్రమానికి మాచర్ల పట్టణ అధ్యక్షులు బుల్లెద్దుల మరియాబాబు మాదిగ మరియు మాచర్ల పట్టణ ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు మాచర్ల హరీష్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాచర్ల రూబెన్ మాదిగ మాట్లాడుతూ భారతదేశానికి ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలు మరువలేని ఉన్నారు ఈరోజు రైల్వే శాఖలో ఫోర్త్ క్లాస్ ఉద్యోగాలు అన్ని ఎస్సీ ఎస్టీలు పొందుతున్నారంటే అది ఆయన చలవే నన్నారు భారతదేశానికి నిజమైన వారసుడిగా పౌరుడిగా దేశాన్ని రక్షించుకునే బాధ్యతను భుజానమోసి రక్షణ శాఖ మంత్రిగా ఉండి పాకిస్థాన్ పై యుద్ధాన్ని గెలిచి వారి చూపు భారతదేశంపై పడాలన్న గజగజ వనికే విధంగా చేసిన ఆయన పనితీరు హర్షనీయమన్నారు. భారతదేశంలో ఈరోజు గోదాములు ఆహార నిల్వలు ఉన్నాయంటే అది ఆయన ఆలోచనని హరిత విప్లవానికి నాంది పలికిన అపర మేధావి ఆయన కొనియాడారు. భారతదేశంలోని ఎవరు చేయలేనని పదవులు చేసినటువంటి వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన తెలియజేశారు. అలాంటి వ్యక్తి ఒక కులానికి కాక ఒక దేశానికే స్ఫూర్తిదాయకమని ఆయన అడుగుజాడల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎప్పుడు పయనిస్తుందని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలో సామాజిక ఉద్యమాలకు పునాదిగా బాధ్యుడిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఉన్నారన్నారు. రాజ్యాంగ రచనలో డాక్టర్ అంబేద్కర్ కు వెన్నంటి ఉండి ఆయన కనేక ఆలోచనలను అందించినటువంటి ఘనత ప్రతి విషయంలో పార్లమెంటులో ఆయనకు మద్దతుగా నిలబడిన తీరు ఈ అణగారిని సమాజంపై ఆయనకున్న ప్రేమను చాటుకుంటుందని ఆయన గుర్తు చేశారు. ఈరోజు బాబు జగ్జీవన్ రావు అనే వ్యక్తిని ఒక కులానికే పరిమితం చేస్తున్నారని ఇది చాలా తప్పు అని ఆయన తెలియజేశారు. అంతేకాక ఆయన కుమార్తె మీరా కుమార్ తండ్రి అడుగుజాడల్లోనే అనేక వెనుకబడిన అణగారిని జాతులకు సేవలందిస్తుందని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలోని ప్రతి ఒక్క విముక్తి పోరాటం చేసేటటువంటి అణగారిన కులాల నాయకులు కు ఆయన ఆదర్శం అన్నారు. మాచర్ల పట్టణ మున్సిపాలిటీ ఆయన విగ్రహానికి నిచ్చెను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల డానియల్ మాదిగ. బుల్లెట్ల శివ మాదిగ. మాచర్ల నాగార్జున. మాచర్ల పవన్ కుమార్. బొల్లెద్దుల సందీప్. మాచర్ల నిఖిల్ మాదిగ. మాచర్ల రాము మాదిగ. పినపాటి మరియమ్మ మాదిగ. సామేలు మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

## మోటార్లను ప్రారంభించిన మేయర్, కమిషనర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని న్యూ ఫిల్టర్ బెడ్ నందు ఏర్పాటు చేసిన రెండు కొత్త మోటార్లను శనివారం నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావులు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ సుజాత మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్‌లో ఒక 60హెచ్‌పి మోటార్, రెండు 30 హెచ్‌పి (ఒక డ్యూటీ, ఒక స్టాండ్ బై) మోటార్లను ప్రారంభించటం జరిగింది అని, వీటి వలన మన ఒంగోలు నగరంలో ఇప్పటివరకు ఉన్న వాటర్ పంపింగ్ సమయంలో ఉన్న ఇబ్బందులును లేకుండా చేయడం జరుగుతోంది అని తెలిపారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ఆదేశాల మేరకు రాబోయే సమ్మర్‌లో ప్రజలు ఇబ్బంది లేకుండా చేయటం కోసం యుద్ధప్రాతిపదికన సుమారు 24 లక్షల రూపాయలతో ఈ మోటార్లను కొని వాటిని రన్నింగ్‌లోకి తీసుకొచ్చినందుకు నగరపాలక సంస్థ కమీషనర్‌కి, ఎంఈ కి, ఉత్తర ఇంజనీరింగ్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. అలాగే మన ఒంగోలు నగరంలో సుమారు 19 శివారు ప్రాంతాలకి రోజుకు 250 వాటర్ టాంకర్ ట్రిప్పులను 40 ట్యాంకర్ల ద్వారా అందించటం జరుగుతోంది అని తెలిపారు. ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ కొత్తగ ప్రారంభించనున్న మోటర్ల వల్ల జోన్7 వాటర్ సప్లైలో ఇబ్బందులు లేకుండా ఉంటాయి అని తెలిపారు. అలాగే ముందు ఉన్న 45హెచ్‌పి మోటార్ ఇప్పటికే రెండు సార్లు రివైండింగ్ వంటి రిపేర్లు చేపించటం జరిగింది అని, మన ఒంగోలు నగర అవసరముల దృష్ట్యా ఇపుడు ఇంజనీరింగ్ విభాగం వారు హెడ్ కాలిక్యులేషన్ చేసి ఈ ఇబ్బందిలేకుండా ఉండేవిధంగా కొత్త మోటార్లను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాతతో పాటు, కమీషనర్ కె వెంకటేశ్వరరావు, ఎంఈ చంద్రయ్య, డిఈ అనిల్, ఎఈ రాజశేఖర్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# భారతమాత ముద్దుబిడ్డ జగ్జీవన్ రామ్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా ఉండాలి

## బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ









**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఏప్రిల్ 5)**

గొప్ప సామాజిక సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడైన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బుడా చైర్మన్ శలగాల రాజశేఖర్ బాబు, ఆర్డీవో పి గ్లోరియా, తదితరులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినీలకు జిల్లా సంయుక్త కలెక్టర్, శాసనసభ్యులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. బాబు జగ్జీవన్ రామ్ ను ప్రేరణగా తీసుకుని విద్యార్థినీలు ముందుకు సాగాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ఎస్సీల నుంచి తొలి రాజకీయ నాయకుడు, భారత ఉప ప్రధానిగా ఎదిగిన గొప్ప వ్యక్తిగా ఆయన అభివర్ణించారు. మంత్రి పదవులను సమర్థంగా నిర్వహించారని, మంత్రిగా ఆయన పనిచేసిన కాలంలో హరిత విప్లవం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. పేదరికం నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారని, భారత దేశ సంక్షేమ కొరకు ఎన్నో సంస్కరణలు చేశారన్నారు. బీహార్ రాష్ట్రంలో ఆయన పుట్టిన ఊరు సందర్శించి, ఆయన చరిత్ర తెలుసుకునే అవకాశం లభించిందని విద్యార్థినీలకు ఆయన వివరించారు. ఆర్థికంగా అత్యంత వెనుకబడిన సామాజిక వర్గాలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రతినెల మూడో శుక్రవారం ఎస్టీలు, దివ్యాంగుల కొరకు ప్రత్యేక పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామని చెప్పారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా జిల్లాలో మూడు వేల మందికి ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందించామన్నారు. బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ సాధించిన విజయాలను భావితరాలకు వివరించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వ వసతి గృహాలలోనే నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలను ప్రభుత్వం దేవాలయాలుగా భావిస్తున్నందున ఇక్కడే నిర్వహిస్తామన్నారు. భారతమాత ముద్దుబిడ్డ జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. 40 సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడిగా, 34 ఏళ్ల పాటు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేసి చరిత్రలో నిలిచిన గొప్ప నాయకుడన్నారు. ఏ శాఖను కేటాయించినప్పటికీ తన ప్రతిభా పాటవాళ్లను చాటుకుని, ఉన్నత విలువలతో మంచి పాలన అందించారన్నారు. దేశ స్వాతంత్ర్యం కొరకు విరోచితంగా పోరాడిన యోధుడని ఆయన చెప్పారు. ఆయనలోని పోరాట పటిమ, ప్రతిభ పాటవాలను గుర్తించిన ఆనాటి ప్రభుత్వాలు క్యాబినెట్లో వివిధ పదవులను కేటాయించిందరన్నారు. ఆయన గొప్పతనాన్ని చాటి చెప్పడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి జాతీయ పండుగలా జరపడం సంతోషదాయకమన్నారు. యుద్ధము, హరిత విప్లవంలో విజయకేతనాన్ని ఎగరవేశారని తెలిపారు. అలాంటి వారిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వివరించారు. విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చని చాటి చెప్పిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని బుడా చైర్మన్ శలగాల రాజశేఖర్ బాబు తెలిపారు. విద్య, ఆర్థిక రంగాలలో అడుగులు ముందుకు వేసినప్పుడే నిజమైన స్వాతంత్రం సాధించినట్లు అవుతుందన్నారు. రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకుని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. మీ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునే అవకాశం విద్యతోనే సాధ్యమన్నారు. అంటరానితనం నిర్మూలనకు ఆయన బీజాలు వేశారన్నార. సమన్యాయం అన్ని సామాజిక వర్గాలకు వర్తించాలనే దిశగా జగ్జీవన్ రామ్ చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ సాధికారత అధికారి రాజా దెబోరా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ, ఎస్సీ, ఎస్టీ నాయకులు చారువాక, ఎన్ ధర్మానాయక్, జి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి కంభం రోడ్డు గుంతలు పూడ్చండి

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 5)**

కనిగిరి నుండి కంభం పోవు ఆర్ అండ్ బి రోడ్డు గుంతల మైపోయాయని వెంటనే వీటన్నిటిని పూడ్చాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కనిగిరి అర్బన్ కాలనీ నుండి హనుమంతునిపాడు మారాపారిపల్లి వరకు గుంతలు ఏర్పడ్డాయని కొన్ని గుంతలు సుమారు రెండు అడుగుల్లోతు వరకు ఉన్నాయని మోటార్ బైకులు ఆటోలు ఈ రోడ్లో తిరగటం చాలా ప్రమాదకరంగా మారినాయని నిరంతరం రిపేర్లు వస్తున్నాయని తక్షణమే రోడ్డు మరమ్మతులు చేయాలని వీరు విజ్ఞప్తి చేశారు. మోటార్ వాహనాలు ప్రమాదాలకు గురైవుతున్నాయని ఆర్టీసీ బస్సులు సైతం గుంతల్లో బస్సులు పోవడం కష్టంగా మారి పక్కన సైడ్ రోడ్డు తీసుకొని రోడ్డు మార్జిన్‌లో వెళ్తున్నారని ఈ రోడ్డులో గ్రానైట్ క్వారీ లారీలు అదిక లోడుతో తిరుగుతున్నాయని ఈ ప్రమాదం వల్ల రోడ్లు తొందరగా దెబ్బతిన్నాయని తెలిపారు.జనవరి తర్వాత గుంతలు లేని రోడ్లను నిర్మిస్తామన్న ప్రభుత్వ హామీ అమలు చేయాలన్నారు. ఓవి రోడ్డు నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతుందని స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని సకాలంలో రోడ్డు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఆదర్శనీయం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 5)**

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమనిన్నారు. దళితుల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారన్నారు. అనంతరం పట్టణంలోని చర్చి సెంటర్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, బద్దిపూడి శికామణి, గురజాల బెంజిమెన్, పులి నాగరాజు, చనమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, మట్టిగుంట శీను, కావలి ఏసుదాసు, దార్ల సుబ్బారావు, లింగాబత్తిన మాల్యాద్రి, చేవూరి రమేష్ బాబు, అక్కిలగుంట ఆశీర్వాదం, గోచిపాతల ప్రసాదు, జడ రవీంద్ర, మెండా లెనిన్ బాబు, ఎండ్లూరి పుల్లయ్య చదలవాడ ఇమ్మానియేలు, ఉచ్చులూరి సుబ్బారావు మరియు పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు బెజవాడ ప్రసాద్, వద్దెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, అత్తంటి శ్రీహరి నాయుడు, షేక్ మున్నా, షేక్ సలాం, చుండూరి శ్రీనివాసరావు, మూసా, కల్లూరి శైలజ, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా వాసులకు శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి శిద్దా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)**



రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా వాసులకు రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామనవమి పర్వ దినాన్ని ప్రతి ఒక్కళ్ళు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. పరిపాలనలో ఆదర్శాన్ని, కుటుంబంలో బంధాలను బంధుత్వాలను ఆదర్శంగా చూపిన శ్రీరామచంద్రమూర్తి మనందరికీ ఆదర్శమని అటువంటి శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి శిద్దా ఆకాంక్షించారు.

## వైసీపీ కార్యాలయంలో మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్

### 118 వ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన వైసీపీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జడ్పీ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)**

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి చుండూరు రవిబాబు, తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్ బాబు జగజీవన్ రామ్ భారత ఒక ప్రధానిగా, కార్మిక శాఖ, రక్షణ మంత్రిగా దేశంలో ఎన్నో సంస్కరణలకు నాంది పలికారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిపాదించిన ఎన్నో అంశాలను పార్లమెంట్లో బలంగా వినిపించారని అన్నారు. కార్మిక చట్టాల అమలులో తన పాత్ర కీలకమని అన్నారు. దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగజీవన్ రామ్ రెండు కళ్ళు అని అటువంటి మహనీయుని స్మరించుకోవటం మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదాసి వెంకయ్య, కటారి శంకర్, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ వై ఎన్ ప్రసాద్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, దుంపా చెంచిరెడ్డి, జెడ్పిటిసి దుంపా రమణమ్మ, బడుగు ఇందిర, భూమిరెడ్డి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 5)**

కందుకూరు నియోజకవర్గం ప్రజలందరికీ మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గారు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం ఆజరామరమైనది. తర తరాలకు ఆదర్శనీయమైనది. సీతారాముల ఆశీస్సులు కందుకూరు నియోజకవర్గం ప్రజల పై ఉండాలని ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని అన్నారు.

## మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

### మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 5)**



పవిత్ర శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని ప్రజలందరికీ మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. ధర్మమూర్తి శ్రీరాముడి జీవన విధానం నుంచి ప్రజలంతా తరతరాలుగా ప్రేరణ పొందుతున్నారు అన్నారు. అన్యోన్య దాంపత్యానికి మారుపేరైన సీతారాములను ఆరాధ్య దైవాలుగా, ఇలవేలుపులుగా హిందువులు కొలుస్తారని ఆయన అన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)

భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమం శనివారం ప్రకాశం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి ప్రత్యక్ష రాజకీయాల్లో తనకంటూ ఒక చెరగని ముద్ర వేసుకున్నటువంటి గొప్ప నాయకుడు బాబు జగజీవన్ రామ్. దళితులకు సాంఘిక సంక్షేమమే కాదు రాజకీయ అవకాశాలు కూడా కల్పించాలని చెప్పి పోరాటం చేసి అనేకమంది దళితులను బడుగు బలహీన వర్గాల వారిని స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనేలా చేసినటువంటి నాయకుడు బాబు జగజీవన్ రామ్. 1935 వ సంవత్సరంలో దళితులకు ఓటు హక్కు కల్పించాలని చెప్పి కామెంట్ కమిషన్కు రిప్రెసెంటేషన్ ఇచ్చారు. మహాత్మా గాంధీతో కలిసి సత్యాగ్రహం, క్విట్ ఇండియా మూమెంట్, సహాయ నిరాకరణ ఉద్యమం ఇలా అనేక కీలకమైనటువంటి స్వాతంత్ర ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కూడా ఏఐసిసి మెంబర్గా, సిడబ్ల్యూసి మెంబర్గా ఒక జాతీయ నాయకుడిగా కీలకపాత్ర వహించారని చెప్పి అన్నారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి తురకపల్లి నాగలక్ష్మి మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ స్వాతంత్రం తర్వాత శాసనసభ్యుడిగా, శాసనమండలి సభ్యులుగా, 8సార్లు పార్లమెంట్ సభ్యుడిగా, 30 సంవత్సరాల పాటు యూనియన్ క్యాబినెట్ మినిస్టర్ గా ఈ దేశ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకమైనటువంటి గుర్తింపు సంపాదించుకున్నటువంటి నాయకుడు బాబు జగజీవన్ రామ్ అని అన్నారు. ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మన్నం ప్రసన్నరాజు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ గొప్ప నాయకుల్లో బాబు జగజీవన్ రామ్ గారు ఒకళ్ళు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా కూడా బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు టి సుధీర్ వర్మ, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైనాం మధు, దాసరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)

మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ ఒంగోలు నగర ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తుందన్నారు. టిడిపి నాయకుడు కొమ్మూరి రవిచంద్ర మాట్లాడుతూ బాబూ జగజ్జివన్ రామ్ దేశాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేశారని కొనియాడారు. ప్రజల కోసం విశేషమైన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. బీఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జివన్ రామ్ దళితులకు రెండు కళ్లు లాంటివారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు హగ్గయ్యరాజు మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బిఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్, పూలే వంటి మహనీయులను గౌరవిస్తుంటే, మిగిలిన పార్టీలు దళితులకు నరకాన్ని చూపించాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల పాలనలో దళితులను చంపడం, డోర్ డెలివరీ చేయడం వంటివి చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎద్దు శశికాంత్ భూషణ్ మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో భారత్ పాకిస్తాన్ పై యుద్ధంలో గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. కార్మిక శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు నగర నాయకులు కొఠారి నాగేశ్వరరావు, బండారు మదన్, బాబురావు,కార్పొరేటర్ వర్డ్స్ వర్త్, నాయకులు అట్లూరి వెంకటేశ్వర్లు, కామేపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ పెట్రోలియం, సోలార్ పరిశ్రమల పొల్యూషన్ వలన ప్రజల ప్రాణాలకు ముప్పు

### కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 5)

భారత పెట్రోలియం, సోలార్ పరిశ్రమల వలన వేలాది మంది ప్రజలకు పొల్యూషన్ వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని, అలాంటి పరిశ్రమలను కరేడు గ్రామానికి అవసరం లేదని అభివృద్ధి కావాలనుకుంటే వేరే ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలని కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు తెలిపారు. భారీ పరిశ్రమల వలన బాగా అభివృద్ధి మా గ్రామం చెందుతుందని, ఉద్యోగ అవకాశాలు వస్తాయని కల్లబొల్లి మాటలు చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అగ్ర నాయకులను సూటిగా ఒక ప్రశ్న వేశారు. అంత ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లయితే ఆరోగ్య సమస్యలు ఏమీ లేకుండా ఉన్నట్లయితే ప్రధానమంత్రి గుజరాత్ రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటారు కదా? అక్కడ ఎందుకని ఏర్పాటు చేసుకోలేదు? అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పంలోనో లేక మంగళగిరిలోనో భారీ పరిశ్రమ ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చేయవచ్చు కదా? అక్కడ ఎందుకని ఈ పరిశ్రమలు పెట్టట్లేదని ప్రశ్నించారు? ఈ పరిశ్రమల వలన పొల్యూషన్ ఏర్పడి వేలాది మంది ప్రజలు మరణాలు చెందుతారని, రోగాల పాలవుతారని, మా గ్రామంతో పాటు ఉలవపాడు, మన్నేటికోట, కొల్లూరుపాడు, చాకిచెర్ల, బద్దిపూడి, భీమవరం గ్రామాలకు కూడా ఈ పొల్యూషన్ వస్తుందని శ్రీనివాసులు తెలిపారు. ఇలాంటి పరిశ్రమలు మాకొద్దు అభివృద్ధి మాకు వద్దు మా ప్రాణాలు మాకు ముద్దు అనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించుకోవాలని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే పరిశ్రమలు మాకు అవసరమా అని ప్రశ్నించారు. ఒక మాజీ రాజకీయ ప్రబుద్ధుడు ఉలవపాడు గుడ్లూరు మండలాల్లో పరిశ్రమలకు అనుకూలంగా భూములు ఉన్నాయని ఆనాడు ప్రకటించటం వలనే ఈనాడు మాకు ఈ దుస్థితి ఏర్పడిందని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు. రాజకీయ నాయకులకు పరిశ్రమ వలన ఆర్థిక అభివృద్ధి లభిస్తుంది ఏమో కానీ ప్రజలకు మాత్రం పొల్యూషన్ వలన ప్రాణాలకు హాని, రోగాల పాలవటం తప్ప అభివృద్ధి శూన్యం అని శ్రీనివాసులు తెలిపారు. ప్రధానమంత్రి సొంత రాష్ట్రంలో అభివృద్ధి అవసరం లేదని ప్రశ్నించారు. అలాగే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గంలో అభివృద్ధి అవసరం లేదా అని ప్రశ్నించారు. భారత్ పెట్రోలియం, సోలార్ కంపెనీల పరిశ్రమలను అక్కడ ఎందుకు ఏర్పాటు చేసుకోవట్లేదని ప్రశ్నించారు. అతి త్వరలో వేలాది మంది ప్రజలతో భారీ పరిశ్రమలు మాకు వద్దు... మా ప్రాణాలు మాకు ముద్దు అనే నినాదంతో భారీ నిరసన కార్యక్రమం చేపట్టబోతున్నామని శ్రీనివాసులు తెలిపారు.

## మండల వైసీపీ నేతల ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 5)

పొన్నలూరులో వైఎస్ఆర్సిపి నాయకులు శనివారం బాబు జగజ్జీవన్ జయంతి వేడుకలు నిర్వహించారు. జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించిన డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ తన జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి సిరిగిరి గోపాల్ రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి మన్నెం చిన్న వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ సీపీ కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, వైసీపీ నియోజకవర్గ వికలాంగుల విభాగం అధ్యక్షుడు నూకతోటి ఏడుకొండలు, వైసీపీ కొండ నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షుడు యర్రా రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, చవటపాలెం సర్పంచ్ అనుమోలు ప్రసాదు, దాసరి రవి, నవులూరి మధు, ముత్తంగి మహేష్, కాటా మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ పందెం - జూదం ప్రకటనల నియంత్రణ పై మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)

దేశంలో ఆన్లైన్ ప్రసార, సోషల్ మీడియా వేదికలలో పందెం, జూదం ఉనికి పెరుగుదలపై ప్రభుత్వ సర్వే, తొలగించిన సామాజిక మాధ్యమాల వేదికలు, కనిపెట్టే విధానం గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ యల్ మురుగన్ సమాధానమిచ్చారు. రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ లిస్టు ప్రకారం పందెం, జూదం రాష్ట్రాలకు సంబందించిన అంశమని తెలిపారు. వీటి వలన కలిగే నష్టాల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం పలు విధాలుగా కృషిచేస్తుందని తెలిపారు. అందులో ముఖ్యమైనవి ముద్రణ, ఎలక్ట్రానిక్, డిజిటల్ మాధ్యమాలకు, మద్దతుదారులకు, వారిని ప్రభావితం చేసే వారికి అలాంటి ప్రకటనల ప్రచురణలను మానుకొనుటకు బహుళ సలహాలు, సూచనలు ఇవ్వడం, వీటి సమాచారం వీక్షించుటకు ఇంటర్ నెట్ లో వుంచడం జరుగుతుందన్నారు. అటువంటి విషయాలను నిలిపివేయుటకు లేక తొలగించుటకు సోషల్ మీడియా వేదికల వారికి, మధ్యవర్తులకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనల ద్వారా తెలియజేయడం వంటి పలు చర్యలను చేపట్టబడుతున్నాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్

### జగజ్జీవరామ్ 118 వ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన సీఐ సుబ్బారావు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, ఏప్రిల్ 5)

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాల సంక్షేమానికి అలుపెరగని పోరాటం చేసిన పోరాటయోధుడు స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డా బాబు జగజ్జీవన్ రామ్ అని మార్కాపురం సిఐ సుబ్బారావు అన్నారు. బాబు జగజీవ రామ్ 118 వ జయంతి సందర్భంగా మార్కాపురం పట్టణం లోని స్థానిక గడియార స్తంభం వద్ద , ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎంఆర్పిఎస్, మహాజన సోషలిస్టు పార్టీ, మాదిగ ఉద్యోగుల సంఘం, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా దళిత సోదరుల నుద్దేశించి సీఐ సుబ్బారావు ప్రశంగించారు. బాబు జగ్జీవన్ గారి సేవలను కొనియాడారు, వారి ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై సైదుబాబు, టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్, మహాజన సోషలిస్టు పార్టీ మార్కాపురం ఇన్చార్జి పందిటి కాశీ రావు మాదిగ,ఎమ్మార్పీఎస్ మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షులు ఎనీబేర కిషోర్ మాదిగ, తర్లుపాడు మండల అధ్యక్షుడు తంగిరాల బాబు మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు చార్లెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, నిసనం పాపయ్య మాదిగ, బూదాల ప్రదీప్ మాదిగ, బాల చెన్నయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కవలకుంట్ల నాగేంద్ర మాదిగ, కోడవటి కంటి దాసు మాదిగ,దళిత నాయకులు, ఆదిమూలపు లూకా మాదిగా,గాలిబ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సోదరులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులర్పించారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని సమరం సాగించిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 5)

దళితులకు అంబేద్కర్ రాజ్యాంగంలో హక్కులు కలిపిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం కోవూరు లోని చేజర్ల వేంకటేశ్వరరెడ్డి కార్యాలయంలో ఆయన బాబు జగజ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ పేద కుటుంబంలో పుట్టి అనేక ఆటు, పోట్లు తట్టుకొని ఉన్నత విద్యను అభ్యసించి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. దళితులకు అంబెద్కర్ రాజ్యాంగంలో హక్కులు కలిపిస్తే, వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ కేంద్ర ప్రభుత్వంలో అనేక కీలక మంత్రిత్వ

శ ా ఖ ల ం

చేపట్టారన్నారు. వారు చేపట్టిన ప్రతి మంత్రిత్వ శాఖ లోనూ ఆయన తన ప్రత్యేకతను చాటుకొన్నారన్నారు. రక్షణ శాఖ మంత్రిగా పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో మన దేశం గెలవడంలో కీలక పాత్ర పోషించారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన కాలంలో హరిత విప్లవం, వ్యవసాయ ఆధునీకరణ కోసం కృషి చేశారన్నారు. కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన చేసిన చట్టాలు నేటికీ అమలు అవుతున్నాయన్నారు. రైల్వే మంత్రిగా పనిచేసిన కాలంలో ఆయన తీసుకొచ్చిన చట్టాలు ఈ రోజుకి అమలు అవుతున్నాయి. ఆ విధంగా ఆయన ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తెచ్చారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశంలోని బడుగు, బలహీన వర్గాల కోసం విశేషమైన కృషి చేశారన్నారు. వారు చేసిన కృషిని గుర్తించి , స్వర్గీయ నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ వారికి సముచితమైన గౌరవం ఇచ్చిందన్నారు. మొట్టమొదటి ఆయన కాంస్య విగ్రహాన్ని రామారావు హైదరబాద్ లో ఏర్పాటు చేసి వారిని గౌరవించారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నారా చంద్రబాబు నాయుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని సెలవు దినంగా ప్రకటించారన్నారు. భారత దేశంలో మరే రాష్ట్రంలోని ఆయన జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించలేదు. ఇంతటి మహనీయుని జయంతి సందర్భంగా మనమందరం ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇందుపూరు మురళీ కృష్ణరెడ్డి, ఇంటూరి విజయ్ కుమార్, గోరిపాటి నరసింహ, కుక్కంటి గోపాల్, గుంజి శ్రీహరి, సప్పరం వెంకటేశ్వర్లు, అజిగంటి రమణయ్య, కాకి భగవాన్, చిట్టమూరి అశోక్, పూల రాంబాబు, సోనగిరి బాబు, గేమిడి శివకృష్ణ, చలంచర్ల నారాయణ, బొడ్డు శ్రీనివాసులు, సలపాక్షి వినయ్, గిద్దలూరు సేనత్ కుమార్, తమీదల ప్రతాప్, ఉప్పర్తి వేమయ్య, దువ్వూరు రంగారెడ్డి, తిరువాయిపాటీ వేణు, చల్లా సూర్య, ఇంటూరీ కిరణ్, చల్లా మురళీ, ముదివర్తి చెందు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 5)



ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి పండుగను జరుపుకోవాలని, ఆ శ్రీరామచంద్రమూర్తి కృపకు పాత్రులు కావాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు శ్రీరామనవమి శు భాకాంక్షలు తెలియజేశారు.

## అట్టహాసంగా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా జన్మదిన వేడుకలు

### అభిమానుల మధ్య అట్టహాసంగా జన్మదిన సంబరాలు

### జన్మదిన వేడుకలకు హాజరైన యువ నేత కందుల రోహిత్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 5)

ప్రకాశం జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా జన్మదిన వేడుకలు పొదిలి పట్టణంలో అట్టహాసంగా జరిగాయి. శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని గౌస్ భాష అభిమానులు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి కుమారుడు యువనేత కందుల రోహిత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌస్ భాష కేక్ కట్ చేశారు. కందుల రోహిత్‌రెడ్డి గౌస్ భాషకు స్వయంగా కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, ఉప్పలపాడు సొసైటీ ఛైర్మన్ ఉలవాగోపి, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, వరికుంట్ల నిరంజన్, వరికూటి వెంకటేశ్వర్లు, గాలిముట్టి నరసింహారావు, ముని శ్రీనివాసులు, షేక్ మౌలాలి, షేక్ రబ్బాని, సుబ్బయ్య, శ్రీకాంత్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొని గౌస్ భాషకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి గౌస్ బాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### - భక్తులు అందుతున్న వసతులపై అధికారులతో సమీక్ష - అభివృద్ధి పనులు పరిశీలన

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 5)

వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు ఎమ్మెల్యే గారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గారికి వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శనం ఏర్పాట్లు చేయాలని, నాణ్యతతో కూడిన ప్రసాదాన్ని భక్తులకు అందించాలని, అన్నదాన ప్రసాద కేంద్రంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు. అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేయడం జరిగింది. కొండ దిగువ భాగంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వసతి రూములను పరిశీలించి, పారిశుద్ధ్య నిర్వహణ, నీటి సౌకర్యాలు ఎలా ఉన్నాయని భక్తులను అడిగి తెలుసుకున్నారు. గోవుల కోసం ఏర్పాటు చేసిన గోశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాగర్ బాబు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, సోమినేని రవీంద్ర, ఇతర నాయకులు పాల్గొన్నారు.









## శ్రీరాముని ఆదర్శ బాటలో కూటమి ప్రభుత్వ పాలన

### శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 5)



శ్రీరాముడి మార్గంలోనే అందరూ మెచ్చే ఆదర్శ సమాజం కోసం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు చెబుతూ శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీరాముడి ఆదర్శాలు సత్యం, ధర్మం, న్యాయం చూపిస్తాయని అందుకే యుగాలు మారినా, తరాలు గడిచినా అవి నిలిచి ఉన్నాయన్నారు. కూటమి పాలన కూడా ఈ బాటలోనే ప్రజలు అందరికీ సేవ చేస్తోందని, రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. శ్రీరాముడు అందరి సహకారంతో రాజ్యం నడిపినట్లే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఐకమత్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికి శాంతి, సంతోషం అందించేందుకు ఆ ఆదర్శ పురుషుడి మార్గంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజలు, ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రజలు అందరి జీవితాల్లో కొత్త వెలుగులు, అవకాశాలు తెచ్చి ఆనందం నింపాలని శ్రీరామచంద్రుణ్ణి కోరుకుంటున్నానన్నారు.

## గోపాలుని భాగ్యలక్ష్మమ్మని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 5)

మార్కాపురం మండలం వేములకోట గ్రామంలో సాక్షి ప్రతినిధి నరసింహారావు మాతృమూర్తి గోపాలుని భాగ్యలక్ష్మమ్మ ఇటీవల కాలంలో కంటికి శాస్త్రచికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు భాగ్యలక్ష్మమ్మ ని పరామర్శించారు.

## క్రిస్టల్ స్పా మసాజ్ సెంటర్ పై పోలీసుల దాడి






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)

ఒంగోలులోని రమ్య ఫాస్ట్ ఫుడ్ ఎదురు అన్నవరపాడులో ఉన్న వెంగమాంబ కాంప్లెక్స్‌లోని క్రిస్టల్ స్పా మసాజ్ సెంటర్ పై టూ టౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఇద్దరు యువకులను, ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 5)



ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి పండుగను జరుపుకోవాలని, ఆ శ్రీరామచంద్రమూర్తి కృపకు పాత్రులు కావాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఏపి రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎండ్లూరి బాలు శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.